

# తుళ్ళలమ్మ

అంత అందమయిన అమ్మాయి తన ప్రక్కన కూర్చుంటుందని తెలిస్తే భాస్కర్ మరింత 'ట్రిమ్'గా తయారయి వచ్చేవాడు. బస్సు ప్రయాణంలో బట్టలెలాగూ నలిగిపోతాయని మంచి బట్టలేసుకోలేదు. ఓ జత మంచి బట్టలు పైన పెట్టిన 'బ్రీఫ్ కేసు'లో ఉన్నాయి.

ఆమె తన చిన్న సూట్కేసు పైన పెడుతుంటే తలెత్తి చూశాడు. అలా రెండు చేతులతో సూట్కేసును ఎత్తి పైన పెడుతున్నప్పుడు నిలువుగా సాగిన సన్నటి నడుము, ఆ పైన పైటని తోస్తున్న ఘనమైన వక్షం చూ...వెంటనే చూపు మరల్చుకున్నాడు. బయట చెల్లెలు సరిత నిలబడి ఉంది. పైగా అది మహా గడుగ్గాయి.

'భలే ఛాన్సు కొట్టేశావురా అన్నయ్యా' అంది కిటికీ అవతల నిలబడ్డ సరిత.

"ఏం ఛాన్సు?"

"ఆ అమ్మాయి చాలా బాగుంది కదూ!" నవ్వింది.

"ఉంటే నాకేం?"

"ఎనిమిది గంటల బస్సు ప్రయాణం"

"ఎప్పుడూ వెళ్ళేదే!"

"గతుకు రోడ్డు"


"అలవాటయిపోయింది"

"ప్రక్కనో అందమయిన అమ్మాయి" చిలిపిగా అంది.

"ష్...ఏం మాటలవి?" అంటూ ఆమెను గమనించాడు.

దంటూరి పండరినాథ్

వాళ్ళ మాటలు వింటుందేమోనని అతని భయం. కాని ఆమె ఇదేం పట్టించుకున్నట్టు లేదు. అప్పుడే పయి




ట విందుగా కన్పకుంటోంది.

"బ్రీఫ్‌కేస్ సరిగ్గా చూసుకున్నావా!" అడిగింది సరిత.

"ఆ.." అన్నాడు.

"డబ్బులు జాగ్రత్త?"

"అలాగే!"

"దారి ఖర్చులకి ఇంకేమయినా కావాలా?"

"వద్దు. నా దగ్గర కొంత డబ్బుంది"

"నలం మ్యారేజెస్ పుస్తకం పెట్టావందులో"

"ఎప్పుడు పెట్టావ్? ఎందుకది?

"బయలుదేరేముందు పెట్టాను. అది చదువు. బా గుంటుంది".

"అలాగే".

"ఎవరికీ ఇవ్వకు. మళ్ళీ తిరిగిరాదు".

"అలాగే...ఇంకేమయినా జాగ్రత్తలున్నాయా?"

"ఆ అమ్మాయి కివ్వు ఫర్వాలేదు. పరిచయం పెరుగు తుందిలే".

"నెమ్మదిగా మాట్లాడు. వింటుందేమో!"

"వింటే ఏం?" గట్టిగా అంది.

"ష్!...పూర్తి అపరిచితురాలు.

అతని మాటలు పూర్తికాకుండానే ఆ అమ్మాయిని గట్టిగా కేకేసింది సరిత.

"ఏమండీ!..ఏమండోయ్ అమ్మాయిగారూ!, మిమ్మ ల్నే!!"

ఆమె సరితవైపు చూసింది.

"వీడు మాఅన్నయ్యండి. పేరు భాస్కర్. మీరెందాక వెళ్తున్నారు!"

భాస్కర్ తనని 'వీడు' అని పరిచయం చేస్తున్నందుకు లోలోపల ఉడుకున్నాడు. కాని ఏమీ అనలేకపోయాడు. చెల్లెలి తత్వం బాగా తెలుసు. అదంతే! ఇంట్లో ఒక్కతే ఆడపిల్ల. నాన్న గారాబం ఎక్కువ. ఎవర్నీ ఒక్కమాట అననీయదు.

ఆమె చెప్పింది.

"అంటే వీడికంటే ముందే దిగిపోతారన్నమాట! వీడు త్త అమాయకుడండీ, ఓ మగాడు పక్కన కూర్చున్నాడ ని మీరేం కంగారు పడకండి."

ఆమె నవ్వింది

"నా పేరు సరిత. మీ పేరేమిటి?"

"ముత్యాలమ్మ."

"వాట్?!"

"ముత్యాలమ్మ"

"ఇంత అందంగా ఉంటే మీకు అదేం పేరండి."

"మావాళ్ళదే పేరు పెట్టారు." నవ్వినప్పుడు ఆమె పెదాలు చాలా అందంగా కదిలాయి.

"వెరీ బ్యాడ్!..సరేగాని, కాస్త మా వాణ్ణి గమనిస్తు ఉండండి. ఎక్కడయినా బస్సాగిపోతే కాఫీ కెళ్ళి బస్సు 'మిస్సు' చేసుకోవటం వాడి 'హాబీ'.

"అలాగే!" నవ్వుతూ అంది.

"ఒరేయ్ అన్నయ్యా! ఓసారి కిందికిరా" ఆజ్ఞాపిస్తున్న ట్టు అంది.


భాస్కర్ బస్సుదిగి వెళ్ళాడు.

"ఒరేయ్" రహస్యంగా అంది" ఈ అమ్మాయి నవ్వి నప్పుడు చాలా అందంగా ఉంటుంది. గమనించావా?"

"అది చెప్పటానికి పిలిచావా?"

కాదు. ఇలాంటి అమ్మాయిల దగ్గరే అబ్బాయిలు జా గ్రత్తగా ఉండాలి. ఏపయిపోయామంటే "బ్రీఫ్‌కేస్" లోని డబ్బు...అంతే సంగతులు"

"ఇప్పుడే తీసి పర్సులో పెట్టుక్కోనా?"



సెక్స్ ఎడ్యుకేషన్ గురించి మహా సభలు జరుగుతు న్నాయి. ఓ టీచర్ లేచి అడిగాడు.

'అయితే పిల్లలకు సెక్స్ ఎడ్యుకేషన్ అవసరమం టారా?

అవసరమే... కాని వాళ్ళకు హోంవర్కు మాత్రం ఇవ్వ కూడదు జవాబిచ్చాడు అధ్యక్షుడు.

కె.వి. మధుసూదనరావు
(కాకినాడ)

"అంత పిరికివాడివయితే ఎలా? కాస్త జాగ్రత్తగా ఉం టే చాలు."

కండక్టర్ 'రైట్! రైట్'.. అరుస్తున్నాడు.

భాస్కర్ తిరిగి బస్సెక్కాడు. బస్సు కదిలింది.

బస్సు బయలుదేరి గంట కావస్తున్నా వాళ్ళిద్దరేం మా ట్లాడుకోలేదు. భాస్కర్ కిటికీలో నుండి బయటి దృ శ్యాలని చూస్తున్నాడు. కాని ఆలోచనలు పక్కన కూర్చు న్న అమ్మాయి మీదే ఉన్నాయి.

ముత్యాలమ్మ 'షాంపూ' పెట్టి తలస్నానం చేసి వచ్చిన ట్టుంది. ఆ పరిమళం అతనికి చాలా దగ్గరగా వస్తోంది. ఆమె వళ్ళు భుజాల దగ్గర మెత్తగా, సీటు మీద వెచ్చగా 'అప్పుడప్పుడు' అతనికి రాసుకుంటోంది. అదే అతనికి నచ్చలేదు. కిటికీ వైపు కూర్చోవటం వల్ల తన కదలికలు పరిమితమయిపోయాయి. 'అడ్జస్టు' చేసుకోవటం కష్ట మయిపోతోంది. అవతల కూర్చున్న వ్యక్తికే 'అడ్జస్టు' చేసుకోవటం సులభం. ఆ అమ్మాయి కిటికీ వైపు, తను అటువైపూ కూర్చోకలిగితే!....ఇలా సాగిపోతున్నా యి ఆలోచనలు.

తరువాత స్టేజిలో బస్సాగింది. అంతలోగా ఓ పథకం అతనిలో సిద్ధమయింది.

భాస్కర్ వెళ్ళి కాఫీ తాగాడు. మరో కప్పు కాఫీ తెచ్చి కిటికీలో నుండి ఆమె కందించాడు. 'చెల్లెలు చేసిన పరిచయం కొంత పనికొచ్చింది' అనుకున్నాడు.

ఆమె మొహమాట పడుతూనే తీసుకుంది. అలా తీసుకునేప్పుడు కిటికీ పక్కకి రాక తప్పలేదామెకు. అలాగే కూర్చుని 'సిప్' చేస్తోంది. ఆలస్యం చేయకుండా అతడు వెళ్ళి ఆమె పక్కన కూర్చున్నాడు. ఇప్పుడు ఆమె కిటికీ వైపుంది. బస్సు బయలుదేరబోయే ముందు టీ కొట్టు వాడొచ్చి ఆమె దగ్గర నుండి ఖాళీ కప్పు తీసుకుని వెళ్ళిపోయాడు.

భాస్కర్ కళ్ళు మూసుకున్నాడు. 'అడ్జెస్టుమెంటు' ఇ ప్పుడు తన కిష్టమయినట్టు చేసుకోవచ్చు. ఆమె ఒంటి స్పర్శ 'అప్పుడప్పుడు' తగిలే సమస్యే లేదు. ఎప్పుడూ అంటుకునే కూర్చుంటాడు!.

మలుపులు, కుదుపులూ వచ్చినప్పుడు ఆమె ఒంటి వెచ్చదనం మరింత వెచ్చగా, మెత్తదనం మరింత మెత్త గా...హాయిగా..ఏలోకాలకో తేలిపోతున్నట్టుంది. స్పీడు గా మలుపులు తిప్పుతున్న డ్రైవరుకి, గతుకుల రోడ్డేసిన కాంట్రాక్టరుకి దారిపొడుగునా ధన్యవాదాలు చెప్పు కుంటూనే ఉన్నాడు మనసులో. కాని తృప్తికి అంతెక్క డుంటుంది? అతడు మరో అడుగు ముందుకేసే ప్ర యత్నం చేశాడు. పథకం ఆలోచించాడు. మరుక్షణం ఆచరణలో పెట్టాడు.

పైనుండి తన బ్రీఫ్‌కేస్ తీసి ఒళ్ళో పెట్టుకుని తెరిచాడు. అందులోనుండి నలంపుస్తకంతీసి సీరియస్‌గా

చదవసాగాడు. ఒళ్ళో 'బ్రీఫ్‌కేస్' అతని ఒడినేగాక ఆమె ఒడి ప్రక్కభాగానికీ తగులుతోంది. దాని కింద నుండి అతని శరీరం ఆమె ఊరువుల మెత్తదనాన్ని మరింత సీరియస్‌గా చదువుతోంది. పుస్తకంలో ఏముందో తెలు సుకునే ప్రయత్నం కూడా చేసే పరిస్థితిలో లేదు.

ఊరికే తెరిచి పట్టుకున్నాడంతే? రాసింది 'చలం' అయి తేనేం?...పక్కన 'చెలి' ఉంటే...తన్మయత్వంలో కాసేపు కళ్ళు మూసుకున్నాడు.

'ఎక్స్‌క్యూజ్ మీ' వినిపించింది.

తెప్పరిల్లాడు. చప్పున సర్దుకున్నాడు.

"ఏం పుస్తకం చదువుతున్నారు?"

"చ...చలం..మ్యూజింగ్స్"

"ఒకసారిస్తారా?"

ఇచ్చేశాడు.

"థాంక్స్" పేజీలు తిరగేయసాగింది.

తేలిగ్గా నిట్టూర్చాడు. గొడవచేస్తుందేమోనని భయపడ్డాడు మొదట...కాని ఏమీ అవలేదు. అలాగని 'రెస్పాన్స్' కూడా లేదు. నిద్రపోతున్నట్టు కళ్ళు మూసుకున్నాడు. బ్రీఫ్‌కేస్ కింద మళ్ళీ మామూలు కార్యక్రమం..అలా ఎంతసేపో!..

మరో స్టాపులో బస్సాగింది.

"మీకేమయినా కావాలా?" అడిగాడు.

"వద్దు" అంది.

బ్రీఫ్‌కేస్ సీట్లో పెట్టి కిందకెళ్ళి రెండు బిస్కట్ పాకెట్లు తీసుకొచ్చాడు.

"ఇవన్నీ ఎందుకు?" నవ్వింది.

"ఫర్వాలేదు" ఒకటి అందించాడు.

"థాంక్స్"

బ్రీఫ్‌కేస్ ఒళ్ళో పెట్టుకుని కూర్చున్నాడు.

'మీ చెల్లాయి గడుగ్గాయిలా ఉందండీ" అంది.

"అవునవును. సరిగ్గా చెప్పారు". కొంపదీసి తను మాటలన్నీ ఈవిడ విందేమోనన్న అనుమానం వచ్చింది.

"మీరు ఉత్త అమాయకులని చెప్పింది".

నిడవలేక నవ్వాడు. రెండున్నర గంటలుగా తాను చేస్తున్న 'స్పర్శా ప్రయోగాన్ని' దృష్టిలో ఉంచుకునే ఆమె ఆమాటలందని అతనికి అర్థమయిపోయింది.

"ఈ ప్రయాణంలో మీ కంపెనీ దొరకటం నాకు సంతోషంగా ఉంది" అంది.

"థాంక్స్" అన్నాడు. ఫర్వాలెదు 'రెస్పాన్స్' వస్తోంది అనుకున్నాడు మనసులో.

"మీ రేం చేస్తుంటారు?" అడిగాడు.

"ఓ క్రిమినల్ లాయరు దగ్గర ఉద్యోగం" అంది.

"ఏ లాయరు?"

"ఏదో ఓ లాయరు. అక్కడన్నీ దొంగతనాలు, హత్యలు, ఫైన్లు, జైలు శిక్షలూ...ఆ విషయం వదిలేయండి. ఇంకేవయినా మాట్లాడండి."

ఏం మాట్లాడాలో వెంటనే తట్టలేదు.

ఆమే అంది. "మీ పుస్తకం మీ పెట్టెలో పెట్టేశాను".

ఆమె చొరవకి ఆశ్చర్యపోయాడు. 'అయినా తను చూపిన 'చొరవ' ముందు ఆమె చేసిన సనెంత?'

"డబ్బులు విషయంలో మీరు చాలా నిర్లక్ష్యంగా ఉంటారు. ఆ పెట్టెకు తాళం వేస్తే మంచిదేమో?"

"ఫర్వాలేదు" ఈజీగా నవ్వేశాడు.

బస్సు కదిలింది. మరో పది నిమిషాల్లో ఆమె నిద్రలోకి జారుకుంది. భాస్కర్ మాత్రం నిద్ర నటించాడు. ఆమె తల అతని భుజం మీదకు వాలింది. అతనిలో



కొడుకుని అడిగింది తల్లి

'అదేమిటి నీ పెళ్లాం నాతో గొడవ పడినపుడల్లా అలా పరిగెత్తుకుని అద్దం దగ్గరకు పోతుందేమిటి రా'

'ఓ .. అదా... నీవు కోపంలో చాలా అందంగా ఉంటావోయ్ అని ఓ సారి నోరు జారానులే'

కె.వి.మధుసూదనరావు

స్వేచ్ఛ మరింత అల్లరి చేయసాగింది. బ్రీఫ్‌కేసు కింద నుండి అరచేయి నెమ్మదిగా పాకి ఆమె శరీరపు మనువు మ విమిరింది. క్రీగంట ఆమె వైపు చూశాడు. ఆమె నిజంగా గాఢనిద్రలో ఉందో లేక నవలాగే నిద్ర నటిస్తుందో అంతు పట్టలేదు. ఉన్నట్టుండి అతనికో అనుమానం వచ్చింది. అరక్షణం ఆలోచించాడు. తర్వాత నెమ్మదిగా తన బ్రీఫ్‌కేస్ తెరిచి పై అరలో చూసుకున్నాడు. ఐదువందల రూపాయల నోటు...లేదు! క్షణం స్థంభించిపోయాడు. తేరుకోడానికి నందకి నిమిషం చొప్పున ఐదు నిమిషాలు పట్టింది. ఎలా పోయింది?! ఆమె వైపు అనుమానంగా చూశాడు. 'ఛ చా...ఈమె అలాంటి

ది కాదు' అని సర్దిచెప్పుకున్నాడు. ఆమె వైపునుండి దృష్టి మరల్చుకోలేకపోయాడు. మూసుకున్న కాటుక కళ్ళు, లేత పెదాలు, కదిలే ముంగురులు, అమాయక వదనం, నిండు చెక్కిళ్ళు..అతని దృష్టి ఇంకా కిందకి కదిలింది. చెదరిన పైట కుదుపులకి కదులుతున్న బరువయిన యవ్వనం..ఆ కాంత సన్నటి నడుమును సగం మాత్రం కప్పిన చీర..ఆ కింద..అతని దృష్టి ఆగిపోయింది. అటు పక్క, ఆమెకూ సీటు అంచుకూ మధ్యనున్న ఇరుకయిన స్థలంలో ఆమె పర్సు!..మళ్ళీ అతనిలో ఆలోచనలు ముసురుకున్నాయి. అనుమానం పెనుభూతమయింది. 'ఒక్కసారి ఆ పర్సు తెరిచి చూస్తే!..'

చుట్టు పక్కల చూశాడు. చాలామంది నిద్రపోతున్నారు. ఒకరిద్దరు ఏదో చదువుకుంటున్నారు. రెండు సీట్ల అవతల ఎవరో ఏదో మాట్లాడుకుంటున్నారు.

నెమ్మదిగా ఆమె పర్సు చేతిలోకి తీసుకున్నాడు. అది చిన్నపర్సు. అరచేతుల మధ్య పట్టుకుని తెరిచాడు మడిచిన ఐదువందల నోటు పైనే కనిపించింది. ఆశ్చర్యపోయాడు. అనుమానించేడే గాని, నిజానికి అది అతడు ఊహించని విషయం. ఏంచేయాలో తోచక కాసేపు ఆలోచించాడు. తర్వాత ఆ నోటు తీసుకుని పర్సు మళ్ళీ యథావిధిగా తీసిన చోట పెట్టేశాడు.

ఇప్పుడా అమ్మాయిని తాకుతూ కూర్చోవాలనిపించలేదు. ఆ స్పర్శలో ఇందాకటి మన్నితత్వం, అనుభూతి లేవు. ఆమె వదనంలో అమాయకత్వం అకస్మాత్తుగా మాయమయిపోయినట్టు తోచింది. కొంచెం పక్కకి జరిగి కూర్చున్నాడు. ఆమె తల మాత్రం అతని భుజం మీదే ఉంది.

అరగంటయ్యాక బస్సాగింది.

ఆమె నిద్రలో నుండి లేచింది. తను పడుకున్న తీరుకి సిగ్గుపడింది.

"సారీ"

"ఫర్వాలేదు" ముభావంగా అన్నాడు.

"ఒకసారి కిందకెళ్ళొస్తాను".


పక్కకి జరిగాడు.

పర్సుతీసుకుని వెళ్ళిపోయింది.

అతడాలోచిస్తున్నాడు. బహుశ ఆ ఐదువందల నోటు మార్చుకునే ప్రయత్నం చేస్తుందేమో! తీరా ఆ నోటు కనిపించక పోయేసరికి ఏం చేస్తుంది. తేలుకుట్టిన దొంగలా నోరు మూసుకుంటుంది. నవ్వుకున్నాడు.

పది నిమిషాలయ్యాక వచ్చింది. మొహం అతడు ఊహించుకున్నట్టే ఉంది. 'తేలుకుట్టిన దొంగలా' కంగారుగా..అదేం పట్టించుకోనట్టు పుస్తకం చదువుతున్నట్టు కూర్చున్నాడు.

ఆమె కిటికీలోంచి ముభావంగా బయటికి చూస్తోంది. మధ్యలో ఏదో అడగటానికి ఒకటి రెండుసార్లు అతని వైపు తిరిగింది. కాని పుస్తకం మీద అతని ఏకాగ్రతని భంగం చేయలేక ఊరుకుంది. అతడు ఇదంతా గమనిస్తూనే ఉన్నాడు. కాని 'రియాక్ట్' కాకుండా జాగ్రత్త



నదుతున్నాడు.

చివరికి అంది "మీరేం అనుకోకపోతే"

"ఎస్..చెప్పండి" సాధ్యమయినంత మామూలుగా అన్నాడు.

"తలనెప్పిగా ఉంది".

"........."

"రెండు తలనెప్పి మాత్రలు తెచ్చిపెట్టరూ?"

"ఇందాక కిందికెళ్ళారుగా".

"ఆ కొట్టు దగ్గర చాలా మంది మగవాళ్ళున్నారు" నవ్వుతూ డబ్బుల కోసం పర్సు తెరవబోయింది.

"ఫర్వాలేదు. చిల్లర నాదగ్గరుంది" అని లేచి బ్రీఫ్‌కేస్‌కి తాళం వేసి బయటకి నడిచాడు.

"ఏమండీ!" పిలిచింది.

కిటికీ దగ్గరికి వెళ్ళాడు.

"ఓ కాఫీ కూడా" అందంగా నవ్వింది.

'అదే నవ్వు! అందమయిన దొంగ నవ్వు!! అసలు పర్సులో డబ్బులు పోయిన విషయం ఇంకా తెలుసుకోలేదేమో?

"అలాగే"

'ఆ పుస్తకం ఇలా ఇవ్వండి. అది పట్టుకుని కాఫీ ఎలా తెస్తారు?'

తీసుకోండి'

అతడో కాఫీ తాగి, తలనెప్పి మాత్రలు, ఓ కాఫీ తెచ్చి ఆమె కిచ్చాడు. మళ్ళీ నవ్వింది అందంగా.

ఆ నవ్వు చూస్తుంటే అతనికి ఒళ్ళు మండిపోతోంది. వయసులో తనకంటే చిన్నదే అయిన చెల్లాయ్ సరిత ఈ 'ముత్యాలమ్మ' నైజాన్ని క్షణంలో పసికట్టినందుకు ఆశ్చర్యంగా ఉందతనికి . అయినా 'ఆడదాన్ని సాటి ఆడదే పసిగడుతుంది' అనిపించింది.

మరో గంట ప్రయాణం చాలా ముభావంగా గడిచింది. ఆమె దిగిపోయే స్టేజీ వచ్చింది. దిగిపోయింది. థాంక్స్, కృతజ్ఞతలు, కనీసం వీడ్కోలు చిరునవ్వు కూడా లేకుండా దిగిపోయింది. 'ఇంకా ఏ మొహం పెట్టుకుని ..అన్నీ..'

భాస్కర్ హాయిగా నిద్రపోయాడు. తను వెళ్ళాల్సిన ఊరొచ్చాక గాని లేవలేదు.

హాస్టలు కెళ్ళి ఓ కప్పు కాఫీ తాగి 'రిఫ్రెష్' అవుదామనుకుంటున్న సమయంలో సరిత దగ్గర నుండి 'ట్రంక్ కాల్' వచ్చింది. ఈ ఎనిమిది గంటల్లో ఏం జరిగి ఉంటుంది? కంగారుగా వార్డెన్ రూమ్‌కి వెళ్ళి రిసీవ్ చేసుకున్నాడు.

"నేనే...ఏమిటే?" అడిగాడు.

"ఏం లేదులే, క్షేమంగా చేరుకున్నావా?"

"ఇది తెల్సుకోడానికేనా? ఫోన్ బిల్లు పెరిగిపోదూ!"

"హాస్టలుకే వెళ్ళావో, ఆ అమ్మాయి వెనకాలే వెళ్ళావో..."

"అనవసరంగా మాట్లాడకు" చిరాగ్గా అన్నాడు.


"ఏం? డబ్బు కొట్టేసిందా?"

"లేదు".

"ఒరేయ్, ఆడపడుచుతో అబద్ధాలు చెప్తే కళ్ళుపోతాయి. డబ్బు కొట్టేసింది కదూ?"

"నిజమే! నీకెలా తెల్సు".

"నగలబడి నవ్వింది".



నాయకుని స్మారక సభలో మాట్లాడు తున్నాడు మంత్రి
ఏ మనిషి అయిన చచ్చాకనే అతని విలువ తెలుస్తుంది అన్నాడు.
గుంపు మధ్యలో గుర్నాధం లేచి మీ విలువ తెలుసుకోవాలని వుంది అన్నాడు.

ఎస్.కాండిన్య, డోన్

"ఫోన్ పెట్టేస్తున్నాను" అన్నాడు.

"నాన్నగారు నీకు ఐదు వందల నోటిచ్చారుగా. దాన్ని పర్సులో కాకుండా బ్రీఫ్‌కేస్‌లో ఎందుకు పెట్టుకున్నావ్?"

"కొత్తనోటు, నడవ బుద్ధి కాలేదు. అందుకని..."

"అమ్మ నాన్నగారికి తెలీకుండా నాకు మరో అయిదు వందల నోటిచ్చింది. నీ పెట్టెలో పెట్టమంది".

"అంటే!...—ఆమె కొట్టేసింది అయిదు వందలు కాదు, వెయ్యి రూపాయలు..."

"అయిందా పని, కొంచెం అందమయిన అమ్మాయి కనిపిస్తే చాలు వెధవ్వేషాలు...నువ్వానూ.."

"............"

"మరేం కంగారు పడకు. చలం పుస్తకం ఇచ్చాను. అది ఉందా?"

"ఉంది".

"ఆ పుస్తకం కవరువిప్పు. అందులో పెట్టాను ఆ డబ్బులు"

"అంటే ..ఆ అమ్మాయి దొంగతనం చేయలేదా?"

"ఊరికే 'ఫూల్'ని చేయటాని కన్నానుగాని, అంత అందమయిన అమ్మాయి దొంగలా కనిపించిందా నీ కళ్ళకి వెధవ'. ఫోన్ పెట్టేసింది.

భాస్కర్‌కి తల తిరిగినంత పనయింది. 'అనవసరంగా ఓ అమాయకురాలి డబ్బు దొంగిలించాడు. ఛఛా...' గదిలోకి నడిచాడు. చేసిన పనికి తన మీద తనకే జుగుప్సగా ఉంది.

నింపాదిగా చలం పుస్తకం మీది కవరు విప్పాడు.

అందులో నోట్లు లేకపోవటం చూసి ఆశ్చర్యపోయాడు.

అతడు ఆశ్చర్యంలో నుండి కోలుకోకముందే కవరు లోపలి వైపు రాయబడ్డ అక్షరాలు వెక్కిరించాయి.

'నా పర్సులో నుండి దొంగిలించిన ఐదువందలు ప్లస్ ఆ దొంగతనానికి 'ఫైను' ఐదువందలు, మొత్తం వెయ్యి రూపాయలు ముట్టాయి. పోలీసులకి పట్టించనందుకు సంతోషించండి.

తలనెప్పి మాత్రలు. కాఫీ కప్పు అందుకుంటూ ముత్యాలమ్మ విసిరిన అందమయిన నవ్వు నవ్వున గుర్తుకొచ్చింది.

